

## 3నుంచి జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్

**ప్రజాశక్తి-నెల్లూరు**

సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు శాంతియతంగా, ఎలాంటి హింసాత్మక సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లావ్యాప్తంగా ఈనెల 3వ తేదీ ఉదయం 6 గంటల నుంచి 6వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం. హరి నారాయణన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 4వ తేదీ ఓట్ల లెక్కింపు రోజు, లెక్కింపునకు ముందు రోజు, లెక్కింపు తర్వాత రెండురోజుల పాటు భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఐదుగురి కంటే ఎక్కువమంది గుమికూడడం, చట్ట విరుద్ధమైన సమావేశాలు, బహిరంగ సమావేశాలు నిర్వహించకూడదన్నారు. జిల్లా ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా జిల్లా యంత్రాంగానికి సహకరించాలని పిలుపునిచ్చారు.

కలెక్టర్ హరినారాయణన్

# నేడు పింఛన్ ఇంటికి..బ్యాంక్ ఖాతాల్లోకి..!

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో, ఏప్రిల్, మే, జూన్‌లల పింఛన్ పంపిణీ వ్యవహారంలో అయోమ యం నెలకొన్న విషయం తెలిసి ందే. .ఏప్రిల్ లో సచివా లయంలో అందజేసిన ప్రభుత్వం, మేలో రెండు నిబంధనలు ప్రవే శపెట్టింది. కొందరికి బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తుండగా, మరి కొందరికి ఇంటికి వెళ్లి అందివ్వ డానికి ఏర్పాట్లు చేసింది. నేడు ఉదయం నుంచి 5వతేదీ లోపు అందరికీ పింఛన్ అందేలా డిఆర్‌డిఎ అధికారులు చర్యలు తీసు కున్నారు. మొత్తం 3.14 లక్షల పింఛన్లలో 86 వేల మందికి ఇంటికి, మరో 2.28 లక్షల మందికి బ్యాంక్ ఖాతాల్లో వేయ నున్నారు. వచ్చే నెల నుంచి ఇంటి వద్దకే పింఛన్ పంపిణీ చేసే అవకాశా లున్నాయి.

- 86 వేల మందికి ఇంటి వద్దకు
- 2.28 లక్షల మందికి బ్యాంక్ ఖాతాల్లో
- వచ్చే నెల నుంచి ఇంటికే పింఛన్

**ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి**

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పింఛన్ పంపిణీ వ్యవహారంలో లబ్ధిదారుల్లో ఆందోళన కొనసాగుతోన్న విషయం తెలిసిందే. రెండు నెలల నుంచి ప్రభుత్వం వివిధ రకాలుగా పింఛన్ పంపిణీ చేసింది. నేడు ఉదయం నుంచి. జిల్లా వ్యాపితంగా 3,14,422 మంది పింఛన్ దారులకు ప్రతి నెలా రూ. 94,06,07,000 పంపిణీ చేస్తున్నారు.నాలుగేళ్ల నుంచి వలంటీర్ల ద్వారా ఒకటో తేదీ ఇంటింటికి చేర్చారు. ప్రస్తుతం ఎన్నికల నేపథ్యంలో ఒక నెల సచివాలయాల్లోనూ, మరో నెల బ్యాంక్‌ల్లో వేశారు. గత నెలలో . ఒకటో తేదీ నుంచి ఐదో తేదీ వరకు అంతా పూర్తి చేశారు. ఈ నెల అలాగే చేస్తున్నారు. భావించగా నేడు 2,28,471, మందికి రూ.68.54 కోట్లు నగదును వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేయనున్నారు. మరో 85,951 మందికి రూ. 25.51 కోట్లు ఇంటికి వెళ్లి అందివ్వనున్నారు. బ్యాంక్ ఖాతా ఉన్న వారికి చెల్లిస్తారు. అందుకోసం అధికారులు ఏర్పాట్లు చేశారు. డిఆర్‌డిఎ పీడీ సాంబశివారెడ్డి ఒకటో తేది ఇంటింటికి వెళ్లి కొందరికి, మరికొందరికి బ్యాంక్ ఖాతాలో జమ చేస్తున్నట్లు తెలిపారు. గత నెల ఒకటో తేదీ మేడే సందర్భంగా బ్యాంక్‌లకు సెలవు ఉండడంతో రెండు, మూడు తేదీల్లో బ్యాంకుల్లో తీసుకునే అవకాశం లేకుండా పోయింది.కొందరికి బ్యాంక్ ఖాతా లేకుండా లేక పోవడం, . అలాగే మూడు నెలలు వరుసగా బ్యాంక్ లావాదేవీలు జరపకపోతే ఖాతాలు నిలిచిపోయాయి. కొన్ని సీతారామ పురం, తదితర ప్రాంతాల్లో బ్యాంకులు తగినట్లు లేవు. ఒకేసారి పింఛను దారులు బ్యాంకు లకు రావడ ంతో ఇబ్బం దులు పడ్డారు. రెండు, రోజుల నుంచి ఎండలు తీవ్రంగా ఉన్నాయి. సుమారు 45 నుంచి 46 డిగ్రీలు ఉన్నాయి. బయట తిరగాలంటే బయపడిపోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో నేటి నుంచి పింఛన్లు పంపిణీకి అధికారులు ఏర్పాట్లు చేశారు. వృద్ధులు, వికలాం గులు, ఆరోగ్యం సరిగా లేని వారి ఇంటికి వెళ్లి సచివాలయ సిబ్బంది అందజేస్తారు. మిగిలిన వారికి వారి వారి బ్యాంక్

ఖాతాల్లోకి వెళుతుంది. మేలో ఎలా పింఛన్ పంపిణీ చేశారో అలాగే నిర్వహిం చడానికి ఏర్పాట్లు ఏశారు. . ఒక వేళ బ్యాంక్ ఖాతా సరిగా లేక నగదు జమ కాకపోతే ఐదో తేదీలోపు వారి ఇంటికి వెళ్లి ఇచ్చేలా అధికారులు చర్యలు తీసుకుం టున్నారు.ఈ విషయంపై డిఆర్‌డిఎ అధికారులకు కలెక్టర్ హరినా రాయణన్ ఆదేశాలు జారీ చేశారు. బ్యాంకులకు నగదు వెళ్లడం, పంపిణీ విషయాలపై జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు. జిల్లా వ్యాపితంగా 86 వేల మందికి నేడు ఇంటికి వెళ్లి పింఛన్ ఇవ్వను న్నారు. వికలాంగులు, కదలలేని స్థితిలో ఉన్నవారు. ఆరోగ్య పింఛన్ దారులు, సైనిక సంక్షేమ పింఛన్ దారులకు సచివాలయ సిబ్బంది ద్వార ఇంటికి నగదు చేరేలా చూస్తున్నారు. బ్యాంక్‌లో నగదు జమ కాకపోయినా తరువాత ఇంటికి వెళ్లి అందిస్తారు. పింఛన్ కోసం గ్రామ సచివాలయం , ఏ ప్రభుత్వ ఆఫీసుకు వెళ్లవద్దని వారికే బ్యాంకు లేదా ఇంటికి చేరేలా చర్యలు తీసుకున్నామని డిఆర్‌డిఎ పీడీ సాంబశివారెడ్డి తెలిపారు. బ్యాంకుల ద్వార నగదు తీసుకోడానికి అనేక ఇబ్బందులు కనిపిస్తున్నాయి. ఎండలు తీవ్రంగా ఉండడంతో ఈ పింఛన్ కోసం జనం బ్యాంక్‌ల ముందు క్యూ కట్టే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితి పింఛన్ పంపిణీ ఏలా జరుగుతుందో చూడాలి. మరో 4వ తేదీ కౌంటింగ్ కావడంతో అందరూ దానిపై ఉన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఐదో తేదీలోపు వంద శాతం పింఛన్ అందిస్తామని అధికారులు చెబుతున్నారు.

మాట్లాడుతున్న వ్య.కా.స. జిల్లా కార్యదర్శి పుల్లయ్య

## ఉపాధి కూలీలకు పని ప్రదేశంలో తాగు నీటి వసతి కల్పించాలి

**ప్రజాశక్తి-కోవూరు**

కోవూరు మండలం, పోతిరెడ్డి పాలెం గ్రామంలో శుక్రవారం ఉపాధి హామీ పనులు జరుగుతోన్న ప్రదేశాన్ని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య, మండల కార్యదర్శి బట్టా పెద్ద అబ్బాయిలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కూలీల పని ప్రదేశంలో ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. కూలీలు మాట్లాడుతూ గ్రామానికి రెండు మూడు కిలోమీటర్ల దూరంలో పని జరుగుతుందని, ఇంత దూరం రావాలంటే కష్టంగా ఉందన్నారు. ఎండలు మండిపోతున్నాయని, తాగడానికి మంచి నీళ్ల కూడా ఉండడం లేదన్నారు. నీళ్లు అడిగితే మీరే తెచ్చుకోవాలని అధికారులు అంటున్నారని తెలిపారు. గతంలో మంచినీళ్లు, మజ్జిగ ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇచ్చే వాళ్లని, ఇప్పుడు ఏమి ఇవ్వడం లేదన్నారు. పని ప్రదేశంలో ఏదైనా ప్రమాదం జరిగితే మెడికల్ కిట్టు కూడా లేదని తెలిపారు. అక్కడ జరుగుతున్న ఆ కాలువ పనుల్లో విష పురుగులు, పెద్ద పెద్ద పాములు, పింజెర్ల లాంటి పాములు ఉన్నాయన్నారు. కూలీలు భయపడుతూ తమకు ఏదైనా జరిగితే ఎవరు దిక్కు అని బాధపడుతూ చెప్పారు. పుల్లయ్య మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టంలో పని ప్రదేశంలో అన్ని రకాలైన వసతులు కల్పించి కూలీలకు భద్రత కల్పించే విధంగా చట్టం ఉందన్నారు. ఇక్కడ వసతులు కల్పించే పరిస్థితి లేదన్నారు. కూలీల పరిస్థితులు గమనించి అన్ని వసతులు కల్పించి పనులు చేపించాలని డిమాండ్ చేశారు.

## ఆరోగ్య సమాజ నిర్మాణానికి కృషి

**ప్రజాశక్తి-నెల్లూరు**

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని, అదే సమయంలో పొగాకు ఉత్పత్తుల వినియోగాన్ని నిలిపివేసి ఆరోగ్య సమాజ నిర్మాణానికి సమాజం లోని ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టరు ఎం.పెంచలయ్య పిలుపు నిచ్చారు. శుక్రవారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహిం చారు.ఈ ర్యాలీని డిఎంహెచ్ఓ జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సమావేశ మందిరంలో పొగాకు వలన కలిగే అనర్థాలను వివ రిస్తూ ముద్రించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తుల వినియోగం వల్ల చిన్నతనం లోనే తీవ్ర అనారోగ్యానికి గురై ప్రాణాలు కోల్పోయే పరిస్థితి సంభవిస్తుందన్నారు. ముఖ్యంగా యువత పొగాకు ఉత్పత్తులైన గుట్కా, ఖైనీ, కిళ్లీ నమలడం ఫ్యాషన్‌గా అలవాటు చేసుకొని ప్రాణాంతకమైన కేన్సర్ వ్యాధికి గురవుతున్నారన్నారు. ఈ ప్రమాదాన్ని గుర్తించి పొగాకు ఉత్పత్తులను వినియోగానికి స్వస్తి పలకాలన్నారు. అడిషినల్ డిఎంహెచ్ఓ డాక్టరు ఖాదర్‌వలి పొగాకు ఉత్పత్తుల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, వచ్చే వ్యాధుల గురించి వివరించారు. ఎన్‌సిడి ప్రాజెక్టు ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టరు సుధీర్‌కుమార్ మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తుల వాడకం వల్ల గుండె జబ్బులు, పక్షవాతం, ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు, ప్రాణాంతకమైన కేన్సర్ వ్యాధిగ్రస్తుల సంఖ్య రోజు రోజుకు పెరిగిపోతున్నాయన్నారు. పొగాకు ఉత్పత్తుల వినియోగానికి బానిసలైన వారు ప్రత్యేకంగా చికిత్సలు నిర్వహించి ఆ అలవాటును మానిపించేందుకు జిజిహెచ్‌లో 'డి-అడిక్షన్' సెంటర్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఈ కేంద్రంలో ఇప్పటి వరకు 2,360 మంది చికిత్సలు తీసుకున్నారన్నారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వారితో పొగాకు రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరమూ కృషి చేసామంటూ ప్రతిజ్ఞ చేయిం చారు.కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సిబ్బంది, ఆర్ఎస్ఆర్ఎం పాఠశాల ఎన్‌సిసి విద్యార్థులు, ఎఎన్ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

జెండా ఊపి ర్యాలీ ప్రారంభిస్తున్న దృశ్యం

వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

## అడ్మిషన్లకు ఆహ్వానం

**ప్రజాశక్తి-కందుకూరు:** తిక్కవరపు రామిరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల 2024-25 విద్యా సంవత్సరానికి 10వ తరగతి పరీక్షలలో ఉత్తీర్ణులైనటువంటి విద్యార్థిని విద్యార్థులకు ఆహ్వానం పలుకుతూ ప్రవేశాలు ప్రారంభమైనవి, అడ్మిషన్లు జరుగుతున్నవి కళాశాలలో సంప్రదించగలరని కళాశాల ప్రిన్సిపల్ ఓరుగంటి వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ విద్యా సంవత్సరానికి ద్వితీయ సంవత్సరం విద్యార్థులు తరగతులు జూన్1 నుంచి ప్రారంభమైనవి విద్యార్థిని విద్యార్థులు క్లాసులకు హాజరు కాగలరని తెలియజేశారు. జూనియర్ కళాశాలలో ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను 460 మార్కులు సాధించిన మా కళాశాల ఆణిముత్యం కుడుముల అఖిలకు మా కళాశాల తరపున ప్రత్యేక అభినందనలు ఈ కళాశాలలో చదివిన విద్యార్థు లను అడిగి తెలుసుకుని కళాశాలలో చేరగలరని కోరారు.

ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు

## మారని చేనేత బతుకులు..

### - కార్మికులకు మౌలిక వసతులు కరువు పట్టించుకోని ప్రభుత్వం

**ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్**

ప్రభుత్వాలు మారినా చేనేత బతుకులు మారడంలేదు. కార్మికులకు మౌలిక వసతులు అందడంలేదు. దీంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే చందంగా ఉంది వీరి పరిస్థితి. అధికారులు పట్టించుకున్న దాఖలాల్లేవు. చేనేత కేవలం భౌతిక వృత్తే కాకుండా కళాత్మకంగా నైపుణ్యంతో కూడిన పని కావడంతో దీనిని నేర్చుకోవడానికి ఎక్కువ సమయం కేటాయించాల్సి ఉంటుంది. చేనేత కుటుంబ సభ్యులే ఎక్కువగా ఈ కళను నేర్చుకుంటారు.చేనేత అన్ని గొప్ప నాగరికతలలో ప్రసిద్ధి చెందింది. దీనిని స్పష్టమైన కారణ రేఖ స్థాపించబడలేదు. క్రీస్తుపూర్వం 4వ శతాబ్దంలో మెరోయ్ లో పత్తి సాగు దాని స్పిన్నింగ్ నేయడం మొదలైన జ్ఞానం ఉన్నత స్థాయికి చేరుకుంది.దశాబ్దాలు గడిచిపోతున్న ఎన్నో ప్రభుత్వాలు మారుతున్న చేనేత కార్మికుల తలరాతలు మారడం లేదని పలువురు కార్మికులు ఆవేదన చెందుతున్నారు. ఆత్మకూరు పురపాలక పరిధిలోని వీవర్స్ కాలనీలో ఏర్పాటైన చేనేత కార్మికుల కాలనీ నేటికీ ఇలాంటి అభివృద్ధి నోచుకోలేదు. ప్రభుత్వం మగ్గాలున్నవారికి ఏదో ఆర్థిక తాత్కాలిక సాయం అందిస్తున్నారే తప్ప తమ వృత్తిని అభివృద్ధి పరిచేలా నేటి విధానంలో చేనేత సాగించేలా మర మగ్గాలను సమకూర్చేయోజన చేయడం లేదని చేనేత కార్మికులు వాపోతున్నారు. ఆత్మకూరు తాలూకాలో ఆత్మకూరు, పొంగూరు , సంగం , పోలిరెడ్డిపల్లి, ఎర్రబెల్లి , హసనాపురం, ఏఎస్ పేట, గండు వారి పల్లి , కావలి ఎడవల్లి , జమ్మవరం , దూబగుంట, జువ్వలకుంటపల్లి చందలూరుపాడు , తదితర గ్రామాలలో చేనేత కార్మికులుఉన్నారు. గతంలో లాగా వారు చేనేత వృత్తి సాగిస్తే గిట్టుబాటు ధర లభించడం లేదు. దాంతో చాలామంది వృత్తికి దూరమవుతున్నారు. ఇతర వృత్తుల్లో సాగలేక చాలామంది ఇబ్బందులు పడుతున్నారు. వారిలో మగ్గాలున్న వారికి ప్రభుత్వం తాత్కాలికంగా ఆర్థిక సాయం అందించినా ఫలితం లేదు. శాశ్వత ప్రాతిపదికన వృత్తిని సాగించాలంటే తమకు కొంత శిక్షణ ఇచ్చి ఆధునిక మరమగ్గాలను గతంలో లాగా బతుకు సాగించాలని చెబుతున్నారు. 1975 వరకు వృత్తి బాగుండేది. అనంతరం క్రమీణ పరిస్థితి ఏర్పడిందని తమకు బ్యాంకుల ద్వారా సౌకర్యం కూడా కల్పించలేదని ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని వీవర్స్ కాలనీ వాసులు చెబుతున్నారు. చేనేత వస్త్రాలకు డిమాండ్ పెరిగిన ఆ గిరాకీ తగ్గట్లుగా తాము అధునాతన రీతిలో నేత చేసే పరిస్థితి లేదని నాటు మగ్గాలపై సాధ్యం కావడంలేదని చెబుతున్నారు. వివర్స్ కాలనీలో పాతికేళ్ల క్రితం 50 కుటుంబాల వారికి ప్రభుత్వం అప్పట్లో మంజూరు చేసిన చిన్నపాటి గహాలు నిర్మించుకున్నామన్నారు. కుటుంబాల సంఖ్య 70కు పెరిగినా ప్రభుత్వం నుండి తగిన ఆదరణ లభించలేదని తమకు పాఠశాల లేదని , అంతర్గత రహదారులు లేవని, సైడు కాలువలు లేవని వర్షాకాలం వస్తే సైడు కాలువలు లేక అవస్థలు ఎదుర్కొంటున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చెందుతున్నారు. కాలనీలో ఆక్రమణలు పెరుగుతున్నాయని, తమ వృత్తి గిట్టుబాటు కాక కొందరు వలసలు వెళ్లారని చెబుతున్నారు. మగ్గాలున్న వారికి ప్రభుత్వం 24 వేల రూపాయలు సాయం అందించిందని. కానీ శాశ్వత ప్రతిపాదన మర్మకారు మంజూరు చేయాల్సిన అవసరం అనివార్యమని తెలిపారు.

## పొగాకు ఉత్పత్తులతో బలవుతున్న యువత

**ప్రజాశక్తి-నెల్లూరు**

18 నుంచి 24 సంవత్సరాల లోపు వయసున్న యువత పొగాకు ఉత్పత్తుల వినియోగానికి బానిసలై బలవుతున్నారని ప్రముఖ చర్మవ్యాధి వైద్య నిపుణులు డాక్టర్ బి. కృష్ణమూర్తి పేర్కొన్నారు. వేదాయపాలెం, అలెన్ రాయల్ దంత వైద్యశాల సమావేశ మందిరంలో కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, అలెన్ రాయల్ దంత వైద్యశాల సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ పొగాకు నివారణ దినం సందర్భంగా డాక్టర్ కృష్ణమూర్తి పొగాకు విముక్తి ఆందోళన అనే కరపత్రం విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పొగతాగడం, పొగాకు ఉత్పత్తులను వినియోగించడం వల్ల శరీరంలో అనేక జబ్బులు వస్తాయన్నారు, ప్రస్తుతం పొగతాగే వారిలోనే 30 శాతం గుండె జబ్బులు వస్తున్నాయన్నారు. కిడ్నీ, ఊపిరితిత్తుల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. పొగాకు ఉత్పత్తుల్లో ఉండే రసాయనాల వలన మెదడు, గుండె, ఊపిరితిత్తులకు రక్తప్రసరణ తగ్గుతుందన్నారు. గుట్కా, ఖైనీ, పొగాకు నములుట వలన నోటి, శ్వాసకోశ కేన్సర్లు వస్తున్నాయన్నారు.వీటి వల్ల జీవిత కాలం తగ్గుముఖం పడుతుందన్నారు. గర్భస్రావాలు, అంగవైకల్యం గల పిల్లల పుట్టుటకు, నరాల బలహీనతకి, నపుంసకత్వనికి దారితీస్తుందన్నారు. అధిక రక్తపోటు, గుండెపోటు, నిద్రలేమి, అల్సర్, అసిడిటీ వచ్చే అవకాశాలు అధికంగా ఉన్నాయని, కంటి చూపు, రుచిని గ్రహించే శక్తిని కోల్పోతారని తెలిపారు. ప్రముఖ కాస్మోటిక్ డెంటల్ సర్జన్ డాక్టర్ విద్య మాట్లాడుతూ పొగతాగడం వల్ల, పొగాకు ఉత్పత్తులను నమలడం వలన దంతాలకు ఉండే చిగుళ్లు కరిగిపోయి, రంగుమారిపోతాయన్నారు. నాలుక, గొంతు, నోరు, అన్నవాహిక ప్రాంతాల్లో కేన్సరు వ్యాపిస్తుందన్నారు. అనంతరం డాక్టర్లు విద్య, కృష్ణమూర్తిలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా పిహెచ్‌సి గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ షేక్ రసూల్, పిహెచ్‌సి నాయకులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, ఎం. శ్రీధర్ రావు, బి.శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్లు కృష్ణమూర్తి,విద్యలను సన్మానిస్తున్న దృశ్యం

## సచివాలయ సిబ్బందితో పెన్షన్ పంపిణీ చేయాలి

**ప్రజాశక్తి-కందుకూరు**

రాష్ట్ర ప్రభుత్వం వద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు ఒకటో తేదీన పంపిణీ చేయనున్న పెన్షన్ కార్యక్రమాన్ని సచివాలయ సిబ్బంది చేత ఇంటింటికి పంపిణీ చేయాలని సిపిఐ కందుకూరు నియోజకవర్గం కార్యదర్శి డి.సురేష్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం బ్యాంకుల ద్వారా పెన్షన్ వేయడం కొంతమంది వృద్ధులకు, వికలాంగులకు బ్యాంకుల్లో అకౌంట్ రన్నింగ్‌లో లేక లేదా కేవైసీ చేయించుకోక పెన్షన్ డబ్బులు తీసుకోవడానికి చాలా ఇబ్బంది పడుతున్నారని కొంతమందికైతే పడిన పెన్షన్ అకౌంట్లో కట్ అవ్వడం వల్ల ఇబ్బందులు పడుతున్నారన్నారు. అదేవిధంగా అకౌంట్లు పడిన డబ్బుల్ని తీసుకోవడానికి వృద్ధులు, వికలాంగులు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారని రాష్ట్రంలో సచివాలయ ఉద్యోగుల ద్వారా ఇంటింటికి పెన్షన్ పంపిణీ చేస్తే బాగుంటుందన్నారు. ప్రభుత్వం ఇవన్నీ ఆలోచించి పెన్షన్ ఇంటింటికి పంపిణీ చేస్తే బాగుంటుందని ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## వామ్మో..ఎండలు బాబోయ్..

### భయాందోళనలో ప్రజలు

**ప్రజాశక్తి-కందుకూరు**

కందుకూరు ప్రాంతంలో నాలుగు రోజులుగా తీక్షణమైన ఎండలు కాయడంతో ప్రజలు హడలెత్తిపోతున్నారు. ఉదయం 6 గంటల నుంచి ఎండలు ప్రారంమవుతున్నాయి. రాత్రి 10 గంటల వరకు కూడా వడగాలులు వీయడంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఎండలు తీవ్రత ఎక్కువగా ఉండటంతో బజారులలో జనం కనిపించట్లేదు. కందుకూరు ప్రాంతంలో అయితే 45 నుంచి 46 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవుతుంది. ఇంత తీవ్రస్థాయిలో ఎండలు ఉండడంతో ప్రజలు జీవన విధానం అయోమయంగా మారింది. ఉదయం 9 గంటలకే కందుకూరు పట్టణంలోని రోడ్లు నిర్మానుషంగా కనిపిస్తున్నాయి. ఫ్యాన్లు కింద సేద తీరడానికి కూడా వీలు లేని పరిస్థితి వేడి దెబ్బ కనిపిస్తుంది. చెమటల కక్కుతూ పని చేసుకోలేక కూలీలు లబోదిబోమంటున్నారు. బయట చేసే పనులకు కూలీలు సెలవులు ప్రకటించుకుంటున్నారు. చిన్న పిల్లలైతే ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఎండల తీవ్రతకు చల్లటి నీళ్ల పానీయాలు తాగడానికి ఆసక్తి చూపుతున్నారు. ఈ ఎండలు ఇలాగే కొనసాగితే వృద్ధులు, చిన్నారులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఏదేమైనా ప్రజలు ఎండ తీవ్రతను తప్పించుకునేందుకు జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

## పొగాకు వాడకాన్ని నిషేధించాలి

**ప్రజాశక్తి-కోవూరు**

ప్రపంచ పొగాకు నిర్మూలన దినోత్సవ సందర్భంగా కొడవలూరు మండలంలోని యల్లాయపాళెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎంఎల్‌హెచ్ పి ఆధ్వర్యంలో శుక్రవారం పెమ్మా రెడ్డిపాలెం .కొత్త ఒంగోలు గ్రామాల్లో పొగాకు నిర్మూలనపై స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ .పొగాకు గుట్కాలు .తంబాకు లాంటి వాడితే కేన్సర్ వ్యాధికి గురవుతారని తెలిపారు. పొగాకు నమలటం వలన దవడ, నోటి కేన్సర్లు వస్తున్నాయని తెలిపారు.ప్రతి ఒక్కరూ పొగాకు నిర్మూలనకు కృషిచేయాలన్నారు. అనంతరం యల్లాయపాళెం పరిధిలోని గ్రామాల్లో స్థానికులకు పొగాకు వలన ఏర్పడే వ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది జాస్మిన్ ఎఎన్ఎం లు శాంత కుమారి, .కీర్తి, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

## వైద్యవృత్తికే వన్నెతెచ్చిన డాక్టరు సుబ్రహ్మణ్యం

**ప్రజాశక్తి-నెల్లూరు**

వైద్యుడిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి ఉద్యోగ విరమణ చేసే నాటి వరకు ఎంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ వైద్య వైద్య వృత్తికే వన్నె తీసుకొచ్చిన వ్యక్తి డాక్టరు జి.సుబ్రహ్మణ్యం అని యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఉద్యోగుల సంఘం గౌరవాధ్యక్షులు నరమాల సతీష్ అన్నారు. శుక్రవారం నగరంలోని సర్వజన ప్రభుత్వ వైద్యశాలలో ఉద్యోగ విరమణ సన్మాన సభ ఏడి ఏడుకొండలు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఉద్యోగులు యూనియన్ గౌరవాధ్యక్షు లు నరమాల సతీష్ కుమార్ మాట్లాడుతూ విధి నిర్వహణలో సమయాపాలన, నిబద్ధత, అంకిత భావం, సేవా భావం, నిజాయతీకి, ప్రభుత్వ నియమ నిబంధనలకు కట్టుబడి మూడు దశబ్దాలకు కు పైగా విధులు నిర్వహించి నేటి తరం వైద్యులకు ఆదర్శప్రాయుడిగా నిలిచారన్నారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యాయులు షేక్ సందాని బాషా, జనరల్ మెడిసిన్ సహాయ ఆచార్యులు డాక్టర్ గంగాధర్, హెడ్ నర్స్ వరలక్ష్మి,, నర్సింగ్ సూపరింటెండెంట్ గిరిజ, సీనియర్ సహాయ కులు పచ్చ మహేంద్ర, శానిటరీ సూపర్‌వైజర్ లు పార్థసారథి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ సుబ్రమణ్యంను సన్మానిస్తున్న దృశ్యం

### ఎపి హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

గవర్నమెంట్ జనరల్ ఆస్పత్రిలో ఆర్ఎంఒగా మంచిగా సేవలందించి అందరి మన్ననలు పొంది ఉద్యోగ విరమణ చేస్తున్న డాక్టరు జి.సుబ్రహ్మణ్యం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డ్రైవర్‌గా పనిచేస్తు ఉద్యోగ విరమణ చేస్తున్న డక్కిలి సుబ్బారావులను ఆంధ్రప్రదేశ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్ నాయకులు అభినందించారు. శుక్రవారం నగరంలో వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో ఏపీ హంస జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్ రావు, గౌరవ అధ్యక్షులు డాక్టర్ వై వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రటరీ కమల కిరణ్‌లు ఉద్యోగ విరమణ చేస్తున్న వారికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో శేషగిరిరావు, మజారుల్లా, నాగరాజమ్మ, మురళి, ఉమా, సుజాత, అశోక్, పృథ్వీ, తదితరులు పాల్గొన్నారు.

## కందుకూరులో పారిశుధ్యం అధ్వానం

**ప్రజాశక్తి-కందుకూరు**

పట్టణంలో రోజురోజుకీ పారిశుధ్య పరిస్థితులు దిగజారుతున్నాయి. ఎన్నికల ముందు వరకు ఎక్కడా కనపడని మురుగు చెత్త కుప్పలు ఇప్పుడు దర్శనమిస్తున్నాయి. పారిశుధ్యం పై అధికారుల పర్యవేక్షణ లోపించడం వల్లనే ఈ పరిస్థితి ఏర్పడినట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. రోడ్లపై ఉన్న చెత్త కుండీలు నిండి కంపు కొడుతున్నాయి. కందుకూరు పట్టణంలో ఇంటింటి చెత్త సేకరణ గడిచిన 15ఏళ్లుగా కొనసాగుతూనే ఉంది. చెత్తకుండీల వద్ద పడవేసిన చెత్తను తొలగించలేని పరిస్థితి ఏర్పడిందంటే నిర్లక్ష్యం ఎంతగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇంటింటి చెత్త సేకరించిన పారిశుధ్య కార్మికులు చెత్తను కుండీల వద్ద వేస్తున్నారు. కుండీల వద్ద పేరుకుపోయిన చెత్తను ట్రాక్టర్లు ఆటోలు ద్వారా డంపింగ్ యార్డ్‌కు తరలించే ప్రక్రియ కందుకూరులో ఉంది. ప్రస్తుతం ఆ పరిస్థితి సక్రంగా కొనసాగడం లేదు. పేటలో మురుగు కాలువల క్లీనింగ్ కూడా తరచుగా జరగడం లేదు. గతంలో వారానికి 15 రోజులకు ఒకసారి మురుగు కాలవలు క్లీన్ చేసే ఆనవాయితీ ఈ మున్సిపాలిటీలో ఉంది. కాలువల నుంచి తీసిన పూడికను అప్పటికప్పుడే బయటికి తరలించేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా పోయింది. కాలువల్లో తీసిన పూడిక కుప్పలు కుప్పలుగా రోడ్లపై దర్శనమిస్తున్నాయి. ఆ కుప్పలు ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తున్నాయి. గతంలో మాదిరిగా మురుగు సైడు కాలువలో తీసిన పూడికను అదే రోజు ఎందుకు తరలించడం లేదని సిబ్బందిని అడిగితే పారిశుధ్య కార్మికుల సంఖ్య పెరగకపోవడమే ఇందుకు కారణం అని చెబుతున్నారు. గడిచిన ఐదేళ్ల కాలంలో సచివాలయ వ్యవస్థ వచ్చింది. ప్రతి సచివాలయానికి ఒక శానిటరీ సెక్రటరీ కూడా ఉన్నారు. మున్సిపాలిటీ మేస్త్రీర్లు, ఇన్‌స్పెక్టర్లు యథాతధంగా కొనసాగుతున్నారు. సిబ్బంది తిరిగి పర్యవేక్షణ మెరుగుపడాల్సింది పోయి దిగజారిపోవడం కేవలం అధికారుల నిర్లక్ష్యమే అనే విమర్శలు వినిపిస్తున్నాయి. పారిశుధ్యం ఏ విధంగా ఉందో దీనిని బట్టి అర్థం చేసుకోవచ్చు .దోమల నివారణకు కనీసం ఫాగింగ్ అయిన చేస్తున్నారా అంటే అదీ లేదు. ఎన్నికలకు ముందు వచ్చిన మున్సిపల్ కమిషనర్ ఒక్కసారి పేటకు వచ్చి ప్రజల పడుతున్న బాధలను తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. పారిశుధ్య పరిస్థితులు ఇలాగే కొనసాగితే కందుకూరులో ప్రజల అంటురోగాల బారిన పడే ప్రమాదం ఉంది.

## ఎక్కడ ప్లస్.. ఎక్కడ మైనస్..!

- కాగితాలపై లెక్కలేసుకుంటున్న నేతలు
- పోలింగ్ సరళిపైనా అభ్యర్థుల కుస్తీ
- పెరిగిన ఓటు శాతంపై శ్రేణులతో సమాలోచనలు



**ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్**

ఎక్కడ ఎన్ని ఓట్లు పడ్డాయి.. ఏ వార్డులో ఎంత పంపిణీ జరిగింది.. ముట్టజెప్పిన డబ్బు పంపిణీ జరిగిందా.. లేక శ్రేణులు ఎంత వెనకేసుకున్నారా.. ఫలితం పరిస్థితి ఏంటనే లెక్కల్లో ఆత్మకూరు నియోజకవర్గంలోని ప్రధాన పార్టీల అభ్యర్థులు తలమునకలయ్యారు. సార్వత్రిక సమరం ఓటింగ్ సమయం ముగియగానే ఎక్కడ ప్లస్.. ఎక్కడ మైనస్ అంటూ కాగితాలపై రాతలు రాసి మరీ లెక్కలు వేసుకుంటున్నారు. గ్రామాలు, వార్డుల వారీగా రాతలు కార్యకర్తలు, సామాజికవర్గం నేతలతో గెలుపు ఓటములను ప్రస్తావిస్తూ ఆరా తీస్తున్నారు. ఎప్పటికప్పుడు అంచనాలు వస్తున్న ఫలితాలపై ఆరా తీస్తున్నారు. విజయం ఖాయమని అనుచరుల వద్ద ధీమా వ్యక్తం చేస్తూనే వార్డుల వారీగా ఎవరు ముందంజలో ఉండే అవకాశం ఉందని బేరీజు వేసుకుంటున్నట్లు అనుచరులు చర్చించుకుంటున్నారు. సూత్రప్రాయంగా ఇన్ని ఓట్లు వస్తాయనే భావనతో ఉన్నప్పటికీ గ్రామాలు, వార్డుల వారీగా శ్రేణుల నుండి వెలువడే గణాంకాలపై చర్చ జరుగుతోంది. పోల్ మేనేజ్ మెంటులో పాల్గొన్న నాయకుల నుండి వస్తున్న అంచనాలపై నాయకులు బేరీజు వేసుకుంటున్నారు.

**పెరిగిన పోలింగ్ శాతంపై..**

13న పోలింగ్ ముగియడంతో ఇప్పుడు ఓటరు ఎవరికి విజయాన్ని కట్టబెట్టాడనే ఉత్కంఠతో ఏ గ్రామంలో.. ఏ వార్డులో ఎన్ని ఓట్లు పడ్డాయి.. ఎవరివైపు ఎన్నెన్ని ఓట్లు చీలాయి.. గెలుపు పరిస్థితి ఏంటనే లెక్కలపై తలమునకలయ్యారనే చర్చ జరుగుతోంది. పెరిగిన పోలింగ్ శాతం ఎవరికి ప్రయోజనం చేకూరుతుందోననే లెక్కలు వేసుకుంటున్నారు.

ఆత్మకూరు అసెంబ్లీ నియోజకవర్గంలో 2,15,401 మంది ఓటర్లు ఉండగా 2019 ఎన్నికల్లో నమోదైన పోలింగ్‌తో పోల్చితే ఓటింగ్ శాతం ఈసారి పెరిగింది. 83.49 శాతం మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. గత ఎన్నికలతో పోలిస్తే ప్రస్తుతం 2 శాతం అధికంగా నమోదైంది. పెరిగిన పోలింగ్ శాతం ఎవరికి ప్రయోజనం అనేదానిపైనా కూడా అభ్యర్థులు సమాలోచనలు మొదలుపెట్టారు. మరోవైపు పోలింగ్ సరళి, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్న తీరు, ఓటింగ్‌లో పాల్గొన్న వారు వ్యక్తం చేసిన అభిప్రాయాలు బేరీజు వేస్తూ లెక్కల్లో మునిగి తేలుతున్నారు. ప్రజల్లో సంక్షేమం, అభివృద్ధి కోరుకుంటున్నారని పెరిగిన పోలింగ్ శాతం తేటతెల్లం చేస్తోందని విశ్లేషకులు చెబుతున్నారు. ఓటుహక్కు వినియోగించుకున్న వారిలో పురుష ఓటర్లు 88,854 మంది ఉండగా మహిళా ఓటర్లు 90974 మంది ఉన్నారు. దాంతో 2120మంది మహిళా ఓటర్లు అధికంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వారి పోలింగ్ సరళి ఏ పార్టీకి అనుకూలిస్తుందో.. వారి ఓటు ఎటువైపు పడిందనే దానిపై ఆయా పార్టీల నేతలు విశ్లేషిస్తున్నారు.

## భానుడి భగ భగలు..

- సామాజిక మహిళా కార్యకర్త చాకలికొండ శారద

**ప్రజాశక్తి-కావలి**

భారత వాతావరణ విభాగం అంచనా ప్రకారం దేశంలో పలు ప్రాంతాల్లో 50 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు పెరుగుతూ, వడగాలులు వీస్తూ, వడదెబ్బకు ప్రాణాలు పోతున్నాయని, ఇక ముఖ్యంగా మానవ తప్పిదాలేనని సామాజిక మహిళా కార్యకర్త విశ్రాంత ప్రధానోపాధ్యాయిని చాకలికొండ శారద వ్యాఖ్యానించారు. సంపన్నులు, మధ్యతరగతిలో పైస్థాయి వారు ఏసీలు, కండిషనర్లు, కూలర్లు కొని ఉపయోగించుకుంటూ కొంత ఉపశమనం పొందుతుండవచ్చన్నారు. కానీ రోజువారీ శ్రామికులు ఎంతఎండైనా కష్టం చేయాల్సిందేనన్నారు. ఇంట్లో ఉంటే, ఉష్ణోగ్రత తీవ్రతను వడగాలులను భరిస్తూ, పసి బిడ్డలు, గర్భిణులు వృద్ధులు ఎండదెబ్బకి బలికాక, చావలేకున్నారన్నారు. ఇంత తీవ్ర ఉష్ణోగ్రతలకు, అడవులను విచక్షణ రహితంగా నరికేయడం, బహుళ అంతస్తుల భవనాలు నిర్మిస్తున్న బిల్డర్స్, రియల్టర్లు కారకులన్నారు. ప్రతివారూ నివసించే ఇళ్లకోసం తప్పక చెట్లు నరకడం, చల్లదనాన్ని, ప్రాణవాయువును ఇచ్చేచెట్లను నరికేస్తూ సమాజానికి పర్యావరణానికి కీడు చేస్తున్నారు. పరిశ్రమల నుండి వెలువడే కర్బన ఉద్గారాలు, విపరీతంగా పెరుగుతున్న పెట్రోలియం డీజిల్ వాహనాల రద్దీ, అవి వదిలే కాలుష్యం ఉష్ణోగ్రతలను పెంచుతున్నాయి. సొంత ఇల్లు కట్టుకునేవారు స్థలానంతా భవన నిర్మాణానికే వినియోగిస్తూ, పెరటిలోని చెట్లను పెంపకాన్ని వదిలేశారు. ప్రభుత్వ, కార్పొరేట్ సంస్థల్లో కూడా చెట్లపెంపకానికి చోటు వదలి చెట్లను పెంచక అదనపు ముట్టా గచ్చు చేయించుకుంటున్నారన్నారు. ఇలాంటి మానవ తప్పిదాలు యావత్ భారతదేశంలో వేసవి కాలాన్ని పెంచడమేగాక, అతి తీవ్ర ఉష్ణోగ్రతలకు కారణమవుతూ ఉన్నాయన్నారు. కేరళ రాష్ట్రంలో ఇల్లు కట్టుమంటే, చెట్టు పెంచుకుంటూన్నారు. అయితే అక్కడి నుండే ఋతుపవనాలు ప్రారంభం కావడం, చెట్లులేని ఇల్లు ఉండకపోవడం విశేషమన్నారు. దేశవ్యాప్తంగా సొంత ఇళ్లు కట్టుకునేవారు చెట్ల పెంపకానికి ఎంత స్థలం వదులుతారో పరిశీలించి అప్పుడే ఇళ్ల నిర్మాణానికి అనుమతులివ్వాలన్నారు. ప్రభుత్వం మిద్దెతోటలను పెంచాలన్నారు. చెట్టుపెంపకానికి కట్టుబడాలన్నారు. వీధులలో రోడ్లకు రెండువైపుల నీడనిచ్చే చెట్లను నాటాలన్నారు. ప్రభుత్వ, ప్రయివేట్ విద్యాలయాల ఆవరణలో విరివిగా చెట్లను పెంచాలన్నారు. ఇదే భావితరాలకు నేటి తరం ఇచ్చే అతి విలువైన ఆస్తి అని విశ్రాంత ప్రధానోపాధ్యాయిని పేర్కొన్నారు.

## మధ్యాహ్న భోజన నిర్వాహకులతో సమీక్ష

**ప్రజాశక్తి-సంగం**

స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో మధ్యాహ్నం భోజనం జిల్లా కోఆర్డినేటర్ మల్లాది, ఎంఇఒ మల్లయ్య మండలంలోని మధ్యాహ్న భోజన నిర్వాహకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి పోషకాలు కలిగిన వంట వండడం, పరిశుభ్రత, వంటగదిలో విపత్తులు ఎదురైన సమయంలో ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలని విషయాలపై పలుసూచనలు చేశారు. వంటలో మెళకువలపై వీడియోల ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ పాఠశాలలో 100 శాతం విద్యార్థులు భోజనం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఆ దిశగా జిల్లా వ్యాప్తంగా మాస్టర్ ట్రైనర్లతో కలిసి మధ్యాహ్న భోజన నిర్వాహకులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ట్రైనర్ మోహన్, మిడ్ డే మీల్ మాస్టర్ ట్రైనర్ నరసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు బేళ్లు కొనుగోలు

**ప్రజాశక్తి-మర్రిపాడు**

మండలంలోని డిసిపల్లి పొగాకు వేలం కేంద్రానికి పలు గ్రామాలకు చెందిన రైతులు 879పొగాకు బేళ్లను వేలం కేంద్రానికి తీసుకురాగా వీటిలో 774పొగాకు బేళ్లను పలు కంపెనీలకు చెందిన వ్యాపారస్థులు కొనుగోలు చేశారనివేలం నిర్వహణాధికారి రాజశేఖర్ తెలిపారు. వివిధ కారణాలతో 87పొగాకు బేళ్ళను తిరస్కరించారు. వీటిలో ఎన్ఎస్ 29 ఎన్ బి40సిఆర్ 18 ఉన్నాయని, అధిక బరువుతో ఉన్న 18 పొగాకు బేళ్లను వేలానికి తిరస్కరించారు. కిలో పొగాకు గరిష్ట ధర రూ.334 కాగా కనిష్ఠ ధర రూ.205, సగటు ధర రూ.269.24 నమోదు కాగా, వేలంలో 22మంది కంపెనీ వ్యాపారస్థులు పాల్గొన్నారన్నారు.

## స్ట్రాంగ్ రూములు పరిశీలన

**ప్రజాశక్తి-కందుకూరు**

నెల్లూరులోని కనుపర్తి రోడ్డులోని 109 కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల లెక్కింపు కేంద్రమైన ప్రియదర్శిని ఇంజినీరింగ్ కాలేజీలో ఈవిఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను పరిశీలించి కౌంటింగ్ కేంద్రాలను సబ్ కలెక్టర్ విద్యాధరితో కలిసి శుక్రవారం సందర్శించారు. కౌంటింగ్ కేంద్రంలో 14 ఈవిఎం లెక్కింపు టేబుల్స్, రెండు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు టేబుల్స్ ను ఏర్పాటు చేశారు. స్ట్రాంగ్ రూములు వద్ద ఉన్న భద్రతను పరిశీలించిన ప్రతినిధి బృందం సంతృప్తిని వ్యక్తం చేసింది. అనంతరం జిల్లా పరిషత్ పాఠశాల గ్రౌండ్ కనపర్తి రోడ్ వద్ద ఏర్పాటుచేసిన పార్కింగ్ స్థలాన్ని కూడా పరిశీలించారు. ఈ ప్రతినిధుల బృందంలో జెసిఎస్ కోఆర్డినేటర్ చీఫ్ ఎలక్షన్ ఏజెంట్ ముప్పవరపు కిషోర్, వైసిపి సీనియర్ నాయకులు పాశం కొండయ్య, యువ నాయకులు సోషల్ మీడియా నియోజకవర్గ కోఆర్డినేటర్ దొడ్డంరెడ్డి మదన్‌మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కౌంటింగ్‌కు ముందే ఉత్కంఠ..

- గెలుపు ఓటములపై బేరీజు
- చర్చలు చేసుకుంటున్న నేతలు
- నేతల కంటే ఓటర్లలోనే ఫలితాల ఉత్కంఠ

**ప్రజాశక్తి-మర్రిపాడు**

అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థుల భవితవ్యం స్ట్రాంగ్ రూముల్లోని ఈవిఎంలలో నిక్షిప్తమైంది. గెలుపు ఓటములపై ఆయా పార్టీల నేతలు ఎవరి లెక్కల వారు వేసుకుంటున్నారు. ఏ ప్రాంతంలో బలంగా ఉన్నాం.. ఎక్కడ పార్టీకి ప్రతికూల పరిస్థితులు ఉన్నాయన్న దానిపై ఇప్పటికే అవగాహన ఉన్న పార్టీల ద్వితీయ శ్రేణి నేతలు ఆయా ప్రాంతాల్లో పోలింగ్‌ను బట్టి ఎవరికి లాభం.. ఎవరికి నష్టం.. అన్నది అంచనాలు వేసుకుంటున్నారు. ఆయా పార్టీలో ఓ వైపు పైకి గెలుస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నా, లోపల మాత్రం జూన్ 4న వెలువడే ఫలితాలపై ఆశలు పెట్టుకుంటున్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల బరిలో నిలిచిన ప్రధాన పార్టీల అభ్యర్థులలో ఎడతెగని టెన్షన్ నెలకొంది.

**ఈవిఎంలలో నిక్షిప్తమైన ఓటర్ తీర్పు..**

ఇంకా 5 రోజుల సమయం ఉండడంతో ఓటర్లు నేతలకంటే ఎనలేని ఉత్కంఠకు గురవుతున్నారు. ముఖ్యంగా మండలంలోని పలు గ్రామాల్లో రచ్చ బండలపై సర్వేలు, విశ్లేషణలతో సమీక్షలపై సమీక్షలు జరుపుతున్నారు. వార్ వన్ సైడేనని టిడిపి గెలుపు తప్పదని స్థానిక టిడిపి నాయకుల అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తెలుగుదేశం కూటమి విజయం తథ్యమని ఆ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించడంతో పాటు మెజార్టీ సీట్లు తమవేనని ధీమాను వ్యక్తం చేస్తుండడమే అందుకు కారణంగా కనిపిస్తుంది.

ఆత్మకూరులో పోలింగ్ అనంతరం ఓటింగ్ సరళి ఆధారంగా టిడిపి కూటమి నాయకులు గెలుపు లెక్కలు వేసుకున్నారు. నియోజకవర్గంలో వైసిపి గెలుపు అంటూ పలు సర్వేలు ముందే ప్రకటించినా.. టిడిపి కూటమి మాత్రం గెలుపుపై ధీమాను వ్యక్తం చేస్తూనే వస్తుంది. కూటమి విజయం ఖాయమని కూడా పలు సర్వేలు స్పష్టం చేస్తున్నాయి. ఎన్నికలలో ఓటింగ్ సరళిని చూసిన ఆనం వర్గీయులు నియోజకవర్గం అభివృద్ధిని కాంక్షించిన మహిళలు, వృద్ధులు, ప్రభుత్వ ప్రయివేటు ఉద్యోగులు, విద్యావంతులు అంతా తమ పక్షానే నిలిచారని ఖచ్చితంగా పేర్కొంటున్నారు. సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందని కుటుంబాలలోని మహిళలు, వృద్ధులు ఆనం ఎంఎల్‌ఎ కావాలని ఆశీర్వదించారని భావిస్తోంది. పోలింగ్‌లో బ్యాలెట్ ఓట్లు ఎక్కువగా పోల్ కావడం తమకి కలిసివచ్చే పరిణామమని టిడిపి నాయకులు ధీమాను వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు యువత అంతా చంద్రబాబుకు అండగా నిలిచారని తెలుగుదేశం కూటమి పార్టీలతో పాటు అభ్యర్థులు గంటాపథంగా చెబుతున్నారు. వైసిపి అరాచకాలు, అక్రమాలు, వేధింపులపై విసిగివేసారిన వారంతా కూటమికి మద్దతును తెలియజేయడం శుభపరిణామమని నమ్ముతుంది. ఇలా టిడిపి కూటమి నాయకులు గెలుపుపై ధీమాను వ్యక్తం చేస్తున్నారు. టిడిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ నాయకుడు చంద్రబాబు సిఎం కావడం ఖాయమంటున్నారు. టిడిపి నేతలు ఆత్మకూరు విజయంపై బలమైన నమ్మకం, విశ్వాసంతోనే ఉన్నారు. పోలింగ్ జరిగిన మరుసటి నాటికి బూత్‌ల వారీగా నమోదైన ఓటింగ్ శాతం బయటకి వచ్చింది. ఏజెంట్ల ద్వారా, బూత్ ఇన్ ఛార్జీల ద్వారా ఆయా పోలింగ్ కేంద్రాల వారీగా ఎన్ని ఓట్లు వస్తాయన్న దానిపై అంచనాలను తెలుసుకుని ఒకటికి పది సార్లు ఓట్ల లెక్కలను వేస్తున్నారు టిడిపి నాయకులు . అంతర్గతంగా సర్వేలు కూడా చేస్తున్నారు. తమ భవిష్యత్ తెలుసుకునేందుకు నాయకులు విభిన్న మార్గాల ద్వారా లెక్కలను రప్పించుకుని వాటిని విశ్లేషించుకుంటున్నారు. అయితే ఈ లెక్కలపై ఎక్కడికక్కడ చర్చోపచర్చలు జరుగుతున్నాయి.

ఒక రోజు టిడిపి గెలుస్తుందని.. మరొక రోజు వైసిపి విజయం సాధిస్తుందని.. కొందరు మాట్లాడుకుంటుండగా ఈ తరహాలో రోజుకో రకమైన మాటలు వినిపిస్తుండడంతో ఇరు పార్టీల నేతలలోను అయోమయం కనిపిస్తుంది. ఇలా పరస్పర విరుద్ధమైన మాటలు విని కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు. ఈ పరిణామాలన్నీ కూడా నేతల కంటే మించి ఓటర్లకు, రాజకీయ ఔత్సాహికులకు ఉత్కంఠ పెంచేస్తున్నాయి.

రాజకీయ విశ్లేషకులు క్షేత్రస్థాయిలో వారు చేసిన అధ్యయనాలను అభ్యర్థులకు వివరిస్తున్నారు. విశ్లేషకులు ఇస్తున్న సమాచారాన్ని ప్రాతిపదికగా చేసుకుని అభ్యర్థులు సన్నిహితుల వద్ద విజయావకాశాలపై చర్చించుకుంటున్నారు. ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ మధ్య ఇంకా ఐదు రోజుల గడువు ఉండడంతో అటు అభ్యర్థులు, ఇటు ఓటర్లలో టెన్షన్ పెరిగిపోతోంది. ఏం జరగబోతోందో తెలుసుకునేందుకు ఎవరికి వారు చేస్తున్న ప్రయత్నాలు ఆసక్తికరంగా కనిపిస్తున్నాయి. ఎవరు ఎన్ని విధాలుగా మాటలు మార్చినా ఓటరు తీర్పు అనేది ఇప్పటికే ఈవీఎంలలో నిక్షిప్తమైంది. అయితే లెక్కింపు జరిగిన రోజున ఆ తీర్పు వెలువడ నుంది. అప్పటి వరకూ అభ్యర్థులతో పాటు వైసిపి, టిడిపి కూటమి నేతలు ఓటర్లలో కూడా టెన్షన్ తప్పదు మరి.

కృష్ణమూర్తి దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

## కృష్ణమూర్తి ఉద్యోగ విరమణ

**ప్రజాశక్తి-కావలి**

కావలి కోర్టులో, వివిధ కోర్టులలో గత 40 యేళ్ల నుంచి వివిధ హోదాలలో పనిచేసి, చివరిలో కోర్టు సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహించిన యాసం కృష్ణమూర్తి శనివారం ఉద్యోగ విరమణ చేశారు. కోర్టులో ఈ సందర్భంగా ఆయనకు సిబ్బంది, న్యాయవాదులు, బంధువులు ఘనంగా సత్కరించారు. కాట సురేంద్ర రెడ్డి అడ్వకేట్, ఇంటూరి శ్రీహరి అండ్ ఫ్యామిలీ మెంబెర్స్ పాల్గొన్నారు.

రైల్వే క్వార్టర్స్

## రైల్వే క్వార్టర్స్‌లో అసాంఘిక కార్యక్రమాలు

**ప్రజాశక్తి-బిట్రగుంట**

బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ రైల్వే తెలుగు మీడియం క్రీడా మైదానం పక్కన ఉన్న రైల్వే క్వార్టర్స్‌లలో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారాయి. యువత గంజాయి మందు వ్యభిచారం జరుగుతున్నట్లు అక్కడ స్థానికులు వాపోతున్నారు. క్రీడా మైదానంలో ప్రతిరోజు సాయంకాలం మందు బాబులకు అడ్డగా మారింది. దానిపై బిట్రగుంట రైల్వే భద్రత సిబ్బంది వెంటనే చర్యలు తీసుకోవాలి అని ప్రజలు వాపోతున్నారు.

## జెవివి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

**ప్రజాశక్తి-కావలి**

కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అధ్యక్షులు తోట. వెంకటేశ్వర్లు అధ్యక్షతన శుక్రవారం ఉదయం 8 గంటలకు కావలి పట్టణంలోని ఆర్‌టిసి బస్టాండ్ వద్ద ఓ గుప్తదాత సౌజన్యంతో సహజ పానీయమైన మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ. రవికుమార్, అధ్యక్షులు తోట. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే కావలి పట్టణంలోని ప్రజలకు ఈ సంవత్సరం కూడా ఆర్‌టిసి బస్టాండ్ వద్ద ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఎండ తీవ్రంగా ఉందని వాతావరణ సంస్థ హెచ్చరించినందున ప్రజలు అత్యవసర పనులు అయితేనే మాత్రమే బయటికి రావాలని సూచించారు. అత్యవసరం అనుకుంటే టోపీ లేదా గొడుగు గానీ వేసుకొని బయటికి రావాల్సిందిగా సూచించారు. కొబ్బరినీళ్లు, మజ్జిగ, అంబలి, నిమ్మరసం మొదలగు సహజ పానీయాలు సేవించాలని సూచించారు. జబ్బు రాక ముందే దానిని నివారించడం ఉత్తమ మార్గమని తెలియజేశారు. అదేవిధంగా పర్యావరణ పరిరక్షణ ప్రతిపౌరుని బాధ్యత అని తెలియజేశారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ.రవికుమార్, అధ్యక్షులు తోట.వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డి. హరనాథ్, ఉపాధ్యక్షులు సి.కల్లయ్య, జె.వి.వి. జిల్లా కార్యదర్శి పాపిశెట్టి. జానకిరామ్, సంయుక్త కార్యదర్శి శ్రీకర్ల.వెంకయ్య, సీఐటీయూ నాయకులు పసుపులేటి.పెంచలయ్య, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్లూరు.మాల్యాద్రి, కార్యవర్గ సభ్యులు ఎం.వి.ఎన్. ప్రసాదరావు, వి.మల్లికార్జునరావు, మొగిలిశెట్టి. జమున, ఎస్.రమణయ్య, గాదిరెడ్డి. రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సెర్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

## కావలిలో కార్డన్ సెర్చ్

**ప్రజాశక్తి-కావలి** : కావలి రెండవ పట్టణ సిఐ కొండవీటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం పెంకుల ఫ్యాక్టరీ గిరిజన కాలనీలో కార్డు అండ్ సెర్చ్ కార్యక్రమం చేపట్టారు. మరో నాలుగు రోజుల్లో ఎన్నికల లెక్కింపు కార్యక్రమం ఉన్న తరుణంలో కావలి పట్నంలో పోలీస్ శాఖ అనువణువు గాలిస్తూ జల్లెడ పడుతున్నారు. పలువురు పోలీసులు పాల్గొన్నారు.

## 2న వైద్య శిబిరం

**ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్**

జన విజ్ఞాన వేదిక ఆత్మకూరు మండల శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం వారి సహకారంతో ప్రతి రెండు నెలలకు ఒకసారి పేద ప్రజల కోసం తక్కువ ఖర్చుతో వైద్య శిబిరాన్ని నిర్వహిస్తారు. 2వ తేదీ మొదటి ఆదివారం ఆత్మకూరు పట్టణంలోని శ్రీ షిరిడీ సాయిరాం కళాశాలలో ఉదయం 7గంటల నుండి నిర్వహి స్తారు. ఆత్మకూరు నియోజకవర్గ పరిసర ప్రాంతం లో షుగర్, బిపి వ్యాధులతో బాధపడుతున్న ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ వైద్య శిబిరానికి హాజరయ్యే పేషెంట్లు పాత మందుల చీటీని (పుస్తకం) తీసుకొని రావాలని తెలిపారు. వైద్య శిబిరంలో షుగర్ టెస్ట్ రూ.25, ఇన్సులిన్ ఒకటి రూ.80, రెండు నెలలకు అవసరమయ్యే మందుల కేవలం రూ.200 అవుతుందని, అందరూఉదయాన్నే పరగడుపున షుగర్ టెస్టులు చేయించుకుని వైద్యం పొందాలని జెవివి మండల శాఖ తెలిపింది.

## ఆరోగ్య కేంద్రంలో తనిఖీలు

**ప్రజాశక్తి-సీతారామపురం**

సిబ్బందితో మాట్లాడుతున్న డాక్టర్ పిఎల్ దయాకర్రావు

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఎఫ్‌డిపి నోడల్ అధికారి డాక్టర్ పి.ఎల్.దయాకర్ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రికార్డులు, ఫార్మాసి గది, ల్యాబ్‌లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పిహెచ్‌సిలోని ఫార్మసీలో రికార్డులు సరిగా లేవని అదేవిధంగా ల్యాబ్‌లో సీరియల్ నెంబర్, ఆబ్స్ట్రాక్ట్ లను పొందుపరచాలన్నారు. పిహెచ్‌సి పరిధిలోని హైరిస్ వ్యాధిగ్రస్తులపై శ్రద్ధ వహిస్తూ వారం రోజుల ముందు నుండే వారికి అందించాల్సిన వైద్యము రికార్డులలో నమోదు చేసుకోవాలని, మాతా శిశుమరణాల రేటు తగ్గించడమే లక్ష్యంగా ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్యకరమైన కాన్పులను చేస్తూ గర్భవతులకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహిస్తూ ఆరోగ్య సూచనలను తెలపాలన్నారు. అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రికార్డుల నిర్వహణ సరిగా లేదని రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండేలా చూడాలని మెడికల్ అధికారికి సూచించారు. మరో నెలలో ఆకస్మికంగా మరోసారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేస్తానని ఆయన తెలిపారు. ఆరోగ్య కేంద్రం సిబ్బందికి పలు సూచనలు సలహాలు అందించారు. కార్యక్రమంలో మెడికల్ అధికారి ఆఫీసర్ ఎ.స్వప్న, సిబ్బంది మజీద్, రసూల్, కృష్ణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఉచిత స్పోకెన్ తరగతులు

**ప్రజాశక్తి-కావలి**

కావలి పట్టణం తుపాన్ నగర్లోని సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో సంయుక్త సేవాసంస్థ సభ్యులు డాక్టర్ కె.ఆనంద్ కుమార్, ఎమ్.వి.ఎన్. ప్రసాదరావు, అళహరి రామక్రిష్ణ, ఎమ్ క్రిష్ణకిశోర్ సహకారంతో నెల రోజుల పాటు విద్యార్థులకు ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్, హిందీ కోచింగ్ ఇచ్చారు. శనివారంతో కోచింగ్ ముగియడంతో శిక్షణ పొందిన విద్యార్థులకు సంయుక్త సేవాసంస్థ సభ్యులందరి సహకారంతో నోట్ బుక్స్ వితరణ చేయడం జరిగింది. కార్యక్రమంలో ఎమ్‌వివిఎన్ ప్రసాదరావు, స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ ఇచ్చిన గురువు మార్కస్, హిందీ కోచింగ్ ఇచ్చిన గురువు రుబీనా పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న దాత ఎమ్.వి.ఎన్. ప్రసాదరావుకు, శిక్షణ ఇచ్చిన గురువులు మార్కస్,రుబీనా లకు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర చిరుసన్మానం చేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ ఈ సంవత్సరం ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున పిల్లలు బయట తిరగకుండా ఉండేం దుకు సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో ఉచితంగా స్పోకెన్ ఇంగ్లిష్, హిందీ కోచింగ్ క్లాసులు నిర్వహించడం జరిగిందని తెలిపారు. పిల్లలందరూ పై కార్యక్రమాన్ని ఎంతో చక్కగా వినియోగించు

కోవడంపై సంతోషంగా ఉందని తెలిపారు. పిల్లలకు ఎంతోచక్కగా కోచింగ్ ఇచ్చిన గురువులు మార్కస్, రుబీనాలను అభినందించారు. ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్న సంస్థ అధ్యక్షుడు సురేంద్రను ప్రత్యేకంగా అభినందించారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ వేసవిలో విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ కోచింగ్ పెట్టేందుకు సహాయం కోరిన వెంటనే స్పందించి సహాయం అందజేసిన దాతలు డాక్టర్ కె.ఆనంద్ కుమార్, ఎమ్‌వివిఎన్ ప్రసాదరావు, అళహరి రామక్రిష్ణ, ఎమ్ క్రిష్ణ కిశోర్‌లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు. అలాగే విద్యార్థులకు నోట్‌బుక్స్ వితరణ చేసిన తమ సంస్థ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు. వచ్చే సంవత్సరం కూడా అవకాశం ఉంటే స్పోకెన్ ఇంగ్లీష్ కోచింగ్ జరుపుతామన్నారు.

## ఎంఇఒకు సన్మానం

**ప్రజాశక్తి-అనంతసాగరం**

ఎంఇఒ-1 మాటిరెడ్డి బాలకృష్ణారెడ్డి శుక్రవారం ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమాన్ని ఎంఇఒ-2 కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి తాజ్‌మస్సుర్, ఉపాధ్యాయ సంఘాలు శాలువాలు కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలను తీర్చడమే కాకుండా విధానపరమైన సలహాలు ఇస్తూ, ఆప్యాయంగా పలకరిస్తూ, సమస్యకు పరిష్కారం చూపేవారని ఉపాధ్యాయ వర్గాలు కొనియాడారు. సాధారణ ఉపాధ్యాయులుగా విధుల్లో చేరి ఉత్తమ ఉపాధ్యాయుడిగా కొనసాగుతూ కలువాయి మండలం ఎంఇఒగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం మండల ఇన్‌ఛార్జి ఎంఇఒ-1గా బాధ్యతలు నిర్వర్తిస్తూ ఇక్కడే పదవి విరమణ చేయడం విశేషం. కార్యక్రమంలో జెడ్‌పి హైస్కూల్ హెడమాస్టర్ లక్ష్మి ప్రసన్న, ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం బోల్తా ..

- ఒకరి మృతి

**ప్రజాశక్తి-ఉదయగిరి**

మండల పరిధిలోని ఉదయగిరి, దాసరపల్లి సమీపంలో ద్విచక్ర వాహనం బోల్తా కొట్టడంతో రమణయ్య మృతి చెందిన సంఘటన శుక్రవారం ఉదయగిరిలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని నేలటూరు గ్రామానికి చెందిన మేడేపల్లి రమణయ్య (40) మతి చెందారు. మృతుడు కొండాపురం మండలంకు స్నేహితుడిని వేడుకలకు హాజరైనందుకు వెళుతుండగా మార్గం మధ్యలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తా కొట్టడం సంఘటన స్థలంలోనే రమణయ్య మృతి చెందాడు. ఉదయం పొలంలో పనులు ముగించుకుని వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. సమాచారం అందుకున్న సిఐ గిరిబాబు, ఎస్ఐ ఇంద్రసేనారెడ్డి ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి కేసు నమోదు చేశారు. అనంతరం మృతదేహాన్ని ప్రభుత్వ కేంద్రానికి తరలించారు.

## యథేచ్ఛగా ప్రభుత్వ భూమి కబ్జా

**ప్రజాశక్తి-మర్రిపాడు** :



ప్రభుత్వ భూముల ఆక్రమణ యథేచ్ఛగా సాగుతోంది. ప్రభుత్వ భూములు అధికంగా ఉండడంతో గుర్తించిన కబ్జాదారులు వాటిని కబ్జా చేస్తున్నారు. మండలంలోని రాజుపాలెంలో జాతీయరహదారి పక్కన సర్వే నెంబర్ 465లో ఉన్న రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని భూ బకాసూరులు రాత్రికి రాత్రి ఆక్రమించి చుట్టూ ఫెన్సింగ్ వేసేందుకు సిద్ధపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు రెవెన్యూ అధికారులకు తెలియజేశారు. ప్రభుత్వ భూములు ఆక్రమించిన అడిగేవారు లేరని పెట్రేగిపోతున్నారు. ప్రభుత్వ భూములపై ఎవరికి హక్కులు ఉండవు. అయినా అక్రమార్కులు వాటిని చదును చేసి పంటలు సాగు చేస్తున్నారు. కొన్ని సంవత్సరాలు గడచిన పిదప తక్కువ ధరకు ఇతరులకు విక్రయిస్తున్నారు. అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పేదలకు దక్కాల్సిన భూములు పెద్దల వశమవుతున్నాయి. ప్రస్తుతం ప్రజావసరాలకు అంగుళం భూమి కూడా లభించే కనిపించడం లేదు. మండలం జిల్లా సరిహద్దు ప్రాంతంలో ఉన్నందున ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంతో ఆక్రమణ దారులు చెలరేగిపోతున్నారు.

**IN THE COURT OF THE SUBORDINATE JUDGE AT POONAMALLEE**
**M.C.O.P.No. 258 of 2022**

JOEL JEBA SHASHAK ...Petitioners
Vs
**R1:** BAPANAPALLI KARTHI S/O BEERAM THIRUPATHI REDDY
**R2:** The manager is ICICI Lombard. General insurance co. Ltd., ...Respondents
**To:**
BAPANAPALLI KARTHI, S/o. BEERAM THIRUPATHI REDDY D.No. 17/1/294, Thirupparrajuvari Street, Nellore Dist, Andhra Pradesh-524001. ...1st Respondent

**NOTICE**

It is hereby submitted that the above petitioners filed the above case as against you. The above said case is posted on 27.06.2024 for your appearance. If you have any objection you may appear in personor through your counsel at the above said court at 10.30 am. Otherwise the matter will be exparte in your absence.

**R.PRAVEEN KUMAR,** B.A., B.L.,
**S.SATHYA MOORTHY** B.A, B.L.,
Advocates,
No.2/997 Mohan Nagar, 87 Veppampattu,
Thiruvallur-692024 Cell: 86109 32524

**In the Court of the III Addl. District Judge : Nellore**
**E.P.No. 935 / 2022**
**Arbitration Case No. 488 / 2021**
**M/s. Shriram City Union Finance Ltd.,** having its Branch Office at Kavali, Rep. by its GPA. Sri **K Phani Kumar**
... Award - Holder
Vs
1. **Bhagyalakshmi Areti**
2. **Areti Srinivasulu**
3. **Areti Venkata Krishnaiah** ... J.Drs

**వేలం ప్రకటన**

పై నెంబరున అవార్డు హోల్డర్ డిక్రీ బాకీ రాబట్టుకొనుటకు 2వ జెడిఆర్ తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని **తే19-06-2024 దిన ఉదయం 10.30 గంటల** నుండి సాయంత్రం 5 గంటల లోపల పై తెలిపిన కోర్టులో బహిరంగ వేలం పాట జరుపబడును. కావున పాట దారులు ఎవ్వరైనా వేలం పాటలో పాల్గొని పాట పాడుకొనవచ్చును.

**SCHEDULE**

SPSR Nellore District, Kavali Registration District, Kavali Sub- Registration District, Kavali Mandal, Musunuru Grama Panchayath, western side to Railway Track Musunuru Village Patta No.100, Sy No.840/1-1 an extent of Ac. 2.50 cents and in Sy.No.827/2 an extent of 2.27 cents total an extent of Ac 4.77 Cents of land laid out into plots, Plot No.47 admeasuring to an extent of 30 ankanams or 240 Sq yds of vacant site **bounded by : East :** Plot No.52, 40.3 ft, **West :** Road 39.9 ft, **North:** Plot No.46, 54.0 ft, **South:** Plot No.48, 54.0 ft**,** Within these an extent of 30 ankanams or 240 sq.yds of vacant site with all easementary rights and appurtenant therein
DHR Value of **Rs.27,00,000 /-**
Field Assistant Value of **Rs.24,00,000 /-**
Market Value of **Rs.13,20,000 /-**

**Sk.Abdul Samath,** B.Com., B.L.,
అవార్డు హోల్డర్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

**In the Court of the III Addl. District Judge : Nellore**
**E.P.No. 599 / 2023**
**O.S.No. 103 / 2018**
**Yanati Ramachandra Reddy,**
S/o **Rama Raghava Reddy**
... D.H.R. / Plaintiff
Vs
1. **Vakati Venu Kumar Reddy** (Died)
2. **Vakati Krishnavenamma** (Died),
3. **Vakati Padmavathamma,**
W/o Late **Venu Kumar Reddy,**
4. **Vakati Vijaya Sankar Reddy,**
S/o Late **Venu Kumar Reddy,**
... J.Drs / Defendants

**వేలం ప్రకటన**

పై నెంబరున డిక్రీ హోల్డర్ డిక్రీ బాకీ రాబట్టుకొనుటకు 3 మరియు 4 జెడిఆర్స్ తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని **తే24-06-2024 దిన ఉదయం 10.30 గంటల** నుండి సాయంత్రం 5 గంటల లోపల పై తెలిపిన కోర్టులో బహిరంగ వేలం పాట జరుపబడును. కావున పాట దారులు ఎవ్వరైనా వేలం పాటలో పాల్గొని పాట పాడుకొనవచ్చును.

**SCHEDULE**

**Item No.1:** SPSR Nellore District Registration - Nellore Sub- Registration - Nellore Municipal Corporation - Kondayapalem Area - Vacant site of 64 Ankanams - Comprised in Survey No.374 of Kondayapalem Village - Near Door No. 26-1/1918, **bounded by : East :** 12 feet wide joint passage, **South :** House and site of Vakati Radha Krishna Reddy, **West :** Canal ; and **North:** Site of Gosu Radha Krishna Reddy.
DHR Value of **Rs.20,00,000 /-**
Field Assistant Value of **Rs.54,40,000 /-**
Market Value for Item No.1, **Rs.58,88,000 /-**

**ఎన్.శ్రీనివాసులు రెడ్డి,** బి.ఎస్‌సి., బి.ఎల్.,
డిక్రీ హోల్డర్ తరపు అడ్వకేట్, నెల్లూరు.